విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 27, అక్టోబరు 2024

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర–బొమ్మనహాల్: అధికారులు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో గ్రామాల్లో సమస్యలను పరిష్కారానికి కృషిచేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో దాసా నాయక్ సూచించారు.శనివారం బొమ్మనహాల్ ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సమావేశం ఎంపీపీ పద్మ అధ్యక్షతన తూతూమంత్రంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు, పశువుల షెడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం ఆయా శాఖల ప్రగతిని అధికారులు వివరించారు.ఈసమావేశంలో తహసీల్దార్ మునివేలు, ఎస్సై నబి రసూల్, వైద్యాధికారి శ్రీలక్ష్మి ,మండల విద్యాశాఖ అధికారులు మల్లికార్జున, వీరన్న, ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ సీనానాయక్, పిఆర్ జెఈ జగదీష్, మండల వ్యవసాయాధికారి సాయికుమార్, మండల పశు వైద్యాధికారి వెంకట్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ, భాగ్యలక్ష్మి, హౌసింగ్ ఏఈరామాంజనేయులు, సూపర్వైజర్లు శాంత కుమారి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల హామీలపై దృష్టి సారించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర–అనంతపురం: ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య అధ్యక్షతన శనివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు టిడిపి జనసేన బిజెపి కూటమి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. కూటమి మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. ఒకవైపు పేదల సమస్యలు పీడిస్తున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేయడానికి తప్పు పట్టారు. కేంద్రం ఇచ్చే నిధులు పార్లమెంటు స్థానాల కోసం జనాభా పెంచుకోమని కోరడం ఏమిటని. ఇది చాలా హాస్యాస్పదమన్నారు. కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ముఖ్యంగా పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇల్లు స్థలాలు ఇచ్చి చెప్పిన మాట ప్రకారం పేదలకు వెంటనే ఇల్లు స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఆయా డిమాండ్లపై నవంబర్ 18వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ఎదుట ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ ధర్నాలో గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలు, ఇండ్లు లేని నిరుపేదలు వారి వ్యక్తిగత అర్జీలతో వచ్చి ధర్నాలు జయప్రదం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని వ్యవసాయ కూలీలకు కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సుల అమలపరిచి భూమిలేని ప్రతి కుటుంబానికి ఒక హెక్టార్ భూమి ఇవ్వాలనిడిమాండ్ చేస్తూ జరుగుతున్న ధర్నాలో జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలోపాల్గొని జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ పెరుగు సంగప్ప, బండారు శివ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్ట సవరణలు నిలుపుదల చేయాలి-ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర–అనంతపురం: రాష్ట్ర ప్రభుత్వం కార్మిక,ఉద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో శనివారం ఏఐటీయూసీ నగర సమితి సమావేశం నగర అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే రాజారెడ్డి , జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ... కేంద్రం కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలు కొనసాగించాలి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి విడనాడి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కానివ్వకుండా అడ్డుకోవాలన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు చేశామని చెప్పుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేయాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహించారని కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సరెండర్ లీవ్స్,డిఏ లు,ఏపి జీఎల్ఐ బాండ్ల బకాయిల విషయంలో పోయిన ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం చేయకుండా బకాయిలు విడుదల చేయాలన్నారు. 12 పిఆర్సీ కమిటీ వెంటనే వేసి సరైన పిఆర్సీ ని ప్రకటించాలన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికుల ఆప్కాస్ రద్దు చేసి పాత పద్ధతిలోనే దళారుల వ్యవస్థ తీసుకొస్తారని ప్రచారం జరుగుతోందని అలా చేయాల్సివస్తే అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులుగా ఉన్న హమాలీ,ఆటో ,వీధివిక్రయదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి వారి అభ్యున్నతికి పాటుపడాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టపరిచి పెండింగ్ ఉన్న క్లైములను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వికె కృష్ణుడు,నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,కోశాధికారి శివ కృష్ణ, ఉపాధ్యక్షులు అక్బర్ వలి, నాగేంద్రబాబు,వెంకటేష్,నగర సహాయ కార్యదర్శిలు వేణుగోపాల్,నారాయణ,వెంకటేష్ జిల్లా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు..రూ.44,600 నగదు స్వాధీనం

విశాలాంధ్ర–తాడిపత్రి: పేకాట రాయుళ్లను అరెస్టుచేసి వారివద్ద నుండి రూ. 44, 600ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశ్రీ జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు తాడిపత్రి సబ్-డివిజనల్ పోలీస్ అధికారి పి.రామక్రిష్ణుడు ఉత్తర్వుల మేరకురాబడిన సమాచారం మేరకు సీఐ అయిన నేను ఎస్సై ధరణి బాబు, పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం మధ్యహ్నం 12.30 గంటల సమయంలో స్థానిక ఎంపిఐ కార్యాలయం వెనుకల ఉన్న సపోటాతోటలో పేకాట ఆడుతున్న సజ్జలదిన్నెకి చెందిన మంజులచౌడయ్య, వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పీవీ శివారెడ్డి పట్టణంలోని పడమటగెరి కి చెందిన టి. బాబా పీరా నందలపాడుకు చెందిన ఈ. చంద్రహాస్ గణేష్ నగర్‌కు చెందిన ఇండ్ల గణేష్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నగదు, 52 పేకాట ముక్కలు స్వాదీనం చేసు కొని కేసు నమోదు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎస్సై కాటుమయ్య పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రికెట్ సామాగ్రిని పంపిణీ

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల క్రికెట్ జట్టుకు క్రికెట్ సామగ్రిని శనివారం క్రీడా మైదానంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డి అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడు తూ క్రీడలు విజయ చిహ్నాలు..జయాపజయాలను సాదరంగా ఆహ్వానించగలిగే శక్తిసామర్థ్యాలు క్రీడలతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో డా.అంకారావు, డా.జే.శ్రీనివాసులు, రామాంజినేయులు, శివశంకర్, మల్లి కార్జునరెడ్డి, మదన్‌రెడ్డి, సిద్ధూ, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డ్వామా పీడీ

విశాలాంధ్ర–ఆత్మకూరు: డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు సలీం భాష ఆత్మకూరు మండలంలో ఆకస్మికంగా పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల ప్రగతిని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ నందు ప్రారంభించిన పనులను తనిఖీ చేయడంలో భాగంగా పనులు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఒడ్డుపల్లి కెనాల్ వద్ద కంపచెట్ల తొలగింపు మామిడి మొక్కల పెంపకం పరిశీలించారు. మామిడి మొక్కలు నాటారు. రైతులకు మొక్కలను బాగా సంరక్షించుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధి హామీ పథకమునకు పనికొచ్చినటువంటి వారి హాజరును తనిఖీ చేశారు. ఆత్మకూరు నందు జరుగుచున్న సిమెంట్ రోడ్డు నిర్మాణం పశువుల షెడ్డు నిర్మాణం పరిశీలించి నాణ్యత గల రోడ్లను వేయాలని ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా ఎక్కువ కాలం వుండే లాగా రోడ్లను వేయాలని తెలిపారు. మండలం నందు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు సిమెంటు కాలువల పనులు జరుగుతున్నాయని, ఇతర పనులు కూడా రూ.2.50 కోట్లతో జరుగుతున్నాయని వీటిని డిసెంబర్ లోగా తప్పక పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. వీటిని పూర్తి చేసి సంక్రాంతి లోగా ప్రారంభోత్సవాలు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఈసీ భాస్కర్ టిఏలు పుష్పాంజలి, నాగార్జున, ప్రతాప్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం పట్టణంలో శనివారం ఆంగ్ల ఉపాధ్యాయుడు గోవిందరాజులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా మృతుడు నియోజకవర్గ పరిధిలోని చిత్తూరుహై స్కూల్ నందు ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేసేవాడు అన్నారు. మృతునికి కుమారుడు భార్య కుమారుదుకలరు. ఇదే విషయంపై పట్టణ సీఐ వెంకటరమణని వివరణ కోరగా విలేకరులకు మీకే తెలియకపోతే మాకెలా తెలుస్తుందని, వ్యంగ్యంగా సమాధానం ఇవ్వడం గోవిందరాజులు మృతి పలు అనుమానాలకి దారితీసింది. గోవిందరాజు మృతి, హత్య, ఆత్మహత్య అనేదానిపై పోలీసులే తేల్చాల్సి ఉంది.

అండర్-16 పోటీల విజేత తాడిపత్రి జట్టు

విశాలాంధ్ర–తాడిపత్రి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం అనంత ప్రీమియర్ లీగ్ అండర్-16 బాలికల క్రికెట్ పోటీల్లో తాడిపత్రి అండర్-16 బాలికల జట్టు విజయం సాధించిందని ఆర్డిటి క్రికెట్ కోచ్ భార్గవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి అండర్-16 జట్టు, ఆత్మకూరు అండర్-16 జట్టులు సీనియర్ క్రికెటర్ చక్రధారి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. మొదట టాస్ గెలిచిన ఆత్మకూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 53 పరుగులకు 19.1 ఓవర్లలో అలౌట్ అయినది. తాడిపత్రి జట్టులోని మేఘన 4 వికెట్లు, శృతి కీర్తన 4 వికెట్లు జిలాన్ సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన తాడిపత్రి బాలికల జట్టు 55 పరుగులు సాధించి, 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గెలుపొందిన తాడిపత్రి జట్టుకు ఏటిఎల్ లలిత, సీనియర్ కోచ్ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారులు, ఆత్మకూర్ కోచ్ రఫీ, పీఈటీలు, మధు, నరసింహ, ఇంద్ర వీణ, వేణు, మల్లికార్జున అభినందనలు తెలిపారు.

పశుగణన గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర–బొమ్మనహాల్: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ అఖిలభారత పశుగణన శనివారం గ్రామాల్లో మొదలైంది. దీనికి సంబంధించిన గోడ పత్రికను ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో దాసా నాయక్, పశువైద్యాధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు ఎంపీటీసీలు ఆవిష్కరించారు. గ్రామాల్లో గణకుల పశు సంపద వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పశుగణన కోసం వచ్చే తమ ఉద్యోగులు సిబ్బందికి పశుపోషకులు పాడి రైతులు సహకరించాలని మండల పశువైద్యాధికారి వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, ఈవోపీఆర్డి దాస్, ఎస్సై నబిరసూల్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోకులానికి భూమి పూజ

విశాలాంధ్ర–అనంతపురం: పశు సంవర్ధకశాఖ, అనంతపురం జిల్లా సంయుక్త సంచాలకులడా.జి.పి.వెంకటస్వామి గార్లదిన్నె మండలం చేరుకొని, పశువుల షెడ్ నిర్మానానికి శనివారం భూమిపూజ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పశువుల షెడ్డు నిర్మాణం ను త్వరితగతిన పూర్తి చేయాలి అనే సంకల్పంతో ప్రభుత్వం చేత మంజూరు కాబడిన గార్లదిన్నె గ్రామానికి చెందిన రఘురాములు అను రైతు యొక్క పశువుల షెడ్డు నిర్మాణం కోసం భూమిపూజ చేయడం జరిగిందన్నారు. పశువుల షెడ్డును త్వరిత గతిన నిర్మించుకోవాలని రైతులకు సూచించారు. మొత్తం గార్లదిన్నె మండలం నందు 79 అప్లికేషన్స్ పశువుల షెడ్డు కొరకు మంజూరు చేసుకొనగా, 21 వాటికి జిల్లా కలెక్టర్ వారు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. ఇంకనూ 26 వాటిని ఎస్టిమేషన్స్ నిర్వహించి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కొరకు పంపడం జరిగిందన్నారు. మిగిలిన 32 అప్లికేషన్స్ నకు సంబందించి ఎస్టిమేషన్స్ వేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీవో నాంచారమ్మా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో శనివారం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఎస్టాబ్లిష్మెంట్ ఏసిటి 2002,రూల్స్ 2007 జిల్లా స్థాయి సలహాకమిటీ, జిల్లా రిజిస్టరింగ్ అథారిటీ కమిటీ సంయుక్త సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ప్రతి ఆసుపత్రి నిర్వాహకులు తప్పనిసరిగా ఏపీ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రుల అసోసియేషన్స్ అప్నా, ఐయంఏ డాక్టర్స్ జిల్లాలోని కొన్ని గ్రామాలను దత్తకు తీసుకోవాలని, స్త్రీలు, చిన్న పిల్లలకు వైద్య సేవలు అవసరమైన గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించిన ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కమిటీకి సంబంధించి ఒక వాట్సప్ గ్రూపును తయారు చేయాలని, దానిలో కమిటీ సభ్యులు సూచనలు, సలహాలు ఒకరికి ఒకరు చర్చించుకుని జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని, అన్ని ఆసుపత్రి నందు డిస్ప్లే బోర్డులు ఉంచాలని, అందులో సమయము, డాక్టర్ చదివిన సర్టిఫికెట్లు వివరాలు, ఎన్ని రూమ్స్, బెడ్స్, వాష్ రూమ్స్ ఆసుపత్రికి సంబంధించిన తదితర అంశాలను ఉండేలా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని 528 ఆస్పత్రులకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయు విధంగా ఎక్స్ ఎల్ షిట్ నందు నమోదు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యులు, ప్రవేట్ వైద్యులు మరియు ఇతర వైద్య సిబ్బంది సమిష్టిగా కృషిచేసి జిల్లాలోని ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలవాలని, మెరుగయిన వైద్య సేవలు అందించాలని, మరి ముఖ్యంగా మహిళలు, శిశువులకు సంబంధించి వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూసి అనంతపురం జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని ఆ విధంగా కృషిచేయాలన్నారు.

విద్యార్థులు క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించండి-ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో శనివారం ఎస్కేయూ ఇంటర్ కళాశాల టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులందరినీ పరిచయం చేసుకున్నారు. టోర్నమెంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో.. క్రీడలు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ఇతర దేశాల్లో క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారని.. వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా కొన్ని కళాశాలలో కూడా నడుపుతున్నారన్నారు. ఈ మార్పు మనదేశంలో కూడా రావాలని ఆయన ఆకాంక్షించారు. తనకు కూడా వ్యక్తిగతంగా క్రీడలంటే చాలా ఇష్టమని.. ఇప్పటికీ సమయం దొరికినప్పుడు క్రికెట్ ఆడుతుంటానన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే.. భవిష్యత్ లో ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చన్నారు. విద్యార్థులు ఈ పోటీలలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని... గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. చాలా చోట్ల కళాశాలలు విద్యాసంస్థల్లో పీఈటీలు క్రీడా సామాగ్రి లేదని తన దృష్టికి వచ్చిందని.. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. ప్రతి ఒక్క విద్యా సంస్థలో పిఈటితో పాటు క్రీడా సామాగ్రి ఉండే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు అన్ని రకాలుగా తాను అండగా ఉంటానని.. వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు తనవంతుగా కృషి చేస్తారని దగ్గుపాటి హామీ ఇచ్చారు.

మానవత విలువలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: సాంకేతిక విద్యతో పాటు మానవతా విలువలను అలవర్చుకోవాలని కేరళ మాజీ డీజీపీ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పివికేకే ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో నూతన విద్యార్థులకి స్వాగతోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డా.రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశోధనాత్మక ప్రమాణాలు మెరుగుపరుచు కోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాంకేతిక విద్యకై కళాశాలలోని సదుపాయాలు, వాటిని ఎలా ఉపయోగించుకోవాలి, ఉన్నతమైన ఆశయాలు నెరవేర్చుకోవాలంటే అవలంబించాల్సిన పద్ధతులు క్షుణ్ణంగా వివరించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కళాపాలు చూపరులను చక్కగా ఆకట్టుకున్నాయి.విశిష్ట అతిథిగా రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ శేఖర్, కళాశాల స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి ఉత్పత్తిని పరిశీలించిన-పీడీ ఉమామహేశ్వరమ్మ

విశాలాంధ్ర–కణేకల్లు: వరి ఉత్పత్తి కేంద్రాని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ శనివారం కనేకల్ మండల కేంద్రంలోని వ్యవసాయ విత్తన ఉత్పత్తి కేంద్రాన్ని జిల్లా పీడీ జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ నందు ఎస్.ఎస్.ఎం ఫారంలో 65.5 ఎకరాలలో బీపీటీ రకం 520 ఏ మరియు ఏడు ఎకరాల్లో బీపీటీ రకము 28 ఏ6 బ్రీడర్ సీడ్ రకమును సాగు చేశారని తెలిపారు. ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో నానో డీఏపీ వాడకాన్ని ప్రయోగాత్మకంగా ఈసారి చేస్తున్నామన్నారు. కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో చేపడుతున్నామని తెలిపారు. ఇంక పలురకాల వరి పంటలు పండిస్తున్న దిగుమతి గూర్చి అడుగు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీనారాయణ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సైకిల్ బహుకరణ

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండల పరిధిలోని సోమలాపురం ఎంపీటీసీ మొండిమల్లికార్జున శనివారం విద్యార్థికి సైకల్ బహుమతిగా ఇచ్చాడు. వివరాల ప్రకారం సోలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెట్‌బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైన ప్రవీణ్ కోరిక మేరకు చిరు చిరుకానుకగా విద్యార్థికి అందించినట్లు ఆయన తెలిపారు.

హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను పరిశీలించిన డ్వామా పీడీ

విశాలాంధ్ర–ఆత్మకూరు: ఆత్మకూరు మండలం తలుపూరులో ఎన్ఆర్ఈజీఎస్ కింద హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను శనివారం డ్వామా పీడీ భాష పరిశీలించారు.ఆత్మకూరులో సీసీ రోడ్స్, షెడ్స్ నిర్మాణాన్ని పరిశీలించారు.

మున్సిపల్ ఉద్యోగుల నిరసనకు అనుమతివ్వాలి

విశాలాంధ్ర–గుత్తి: మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న చేపట్టనున్న నిరసనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియాకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మికులకు అవసరమైన పనిముట్లు, పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యపెంపు, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికసంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మహేష్,ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి సుంకన్నన్,కోశాధికారి బాలరంగన్న,ఈశ్వరయ్య, రాజశేఖర్, రత్నాలు, రామాంజనేయులు, శ్రీనివాసులు నాగేంద్ర, వినయ్‌లున్నారు.

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణ

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం గ్రామ కార్యదర్శి గౌస్‌సాహెబ్ పర్యవేక్షించారు. ప్రధాన రహదారులు అయినటువంటి అనంతపురం, గుంతకల్లు కు వెళ్లే రహదారులకు ఇరువైపులా పేరుకుపోయిన మట్టి కుప్పలు- చెత్తచెదరాన్ని సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించి అవకాశాలు ఉన్నాయని సిబ్బంది పారిశుద్ధ్య పనులపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రపరచి చెత్తాచెదారాలను తొలగించాలని సిబ్బందికి సూచించారు.

గురుకుల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–కంబదూరు: మండల పరిధిలోని నూతిమడుగులో ప్రభుత్వం నిర్మిస్తున్న గురుకుల పాఠశాల నిర్మాణాన్ని శనివారం ఎమ్మెల్యేసురేంద్రబాబు పరిశీలించారు. అర్థాంతరంగా ఆగిపోవడంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలను పూర్తి చేస్తానని వారు హామీ ఇచ్చారు.

జిల్లా వ్యవసాయాధికారి అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : ఉద్దేహాళ్ ప్రథమిక సహకార సంఘ (సొసైటీ)ని శనివారం జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక సహకార సంఘంలో కంప్యూటరైజేషన్ ప్రక్రియ ను వేగవంతం చేయాలన్నారు. సొసైటీలో ఏర్పాటుచేసిన కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి భారతీయ జన్ ఔషధి యోజన సెంటరును పర్యవేక్షించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్లు చూశారు, యూరియా కొరత రాకుండ రైతులకు అమ్మకాలు జరపాలని సొసైటీ సీఈఓ హనుమంతుకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికుమార్, ఏఈఓ గోపాల్, రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చివరి మజిలికి చేర్చిన ఫౌండేషన్ సభ్యులు

విశాలాంధ్ర–యాడికి : మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివాస ముంటున్న మాయకుంట్ల నారాయణ (73) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు చివరి మజిలికి చేర్చారు.. మృతుడికి ఒక కొడుకు మాయకుంట్ల నరసింహ మాత్రమే ఉండడం చేత బంధువులు ఎవరు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాకపోవడంతో యాడికి ఫౌండేషన్ మరియు వేదుకాపుర ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ తరపున సభ్యుల వెళ్లి మాయకుంట్ల నారాయణ చివరి మజిలీని పూర్తి చేశారు. కొడుకులు లేనివారికి బంధువులు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాని వారికి మీ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలు ఎనలేనివని మాయకుంట్ల నరసింహ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, జొన్నల వెంకటేశు, సాకారే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావల సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే కూటమి ముఖ్యం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: రైతులు ప్రజల శ్రేయస్సు ముఖ్యమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం ఆయా శాఖల అధికారులతో కలిసి కూలిన బ్రిడ్జిని సందర్శించి వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పేరూరు డ్యామ్ గేట్లు ఎత్తిన సమయంలో పెన్నానదిపై నూతిమడుగు సమీపంలో ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోతే అప్పటి ఎమ్మెల్యే, మంత్రిగా ఉషశ్రీ చరణ్ ఉండి కనీసం కూలిన బ్రిడ్జి చూడటానికి కూడా రాలేదంటే ఎంత దౌర్భాగ్యమో అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఏద్దేవా చేశారు.గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నూతిమడుగు సమీపంలోని పెన్నానదిపై ఉన్న బ్రిడ్జి మధ్యలో కూలిపోయిందని గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వెంటనే కూలిన బ్రిడ్జి ప్రాంతాన్ని ఆర్ అండ్ బీ అధికారులతో కలసి పరిశీలించారు. ఆయా గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగస్థులకు ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే అమిలినేని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణానికి ఎంత నిధులు అవసరమో ఎస్టిమేషన్లు వేసి సంబంధిత శాఖ అధికారులకు అందించాలని వచ్చే మూడు, నాలుగు నెలల్లో బ్రిడ్జి నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే అమిలినేని భరోసా ఇచ్చారు . కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తెదేపా నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 27, అక్టోబరు 2024

బెల్ట్ దుకాణాలకు అడ్డుకట్ట వేయాలి- సిపిఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-తలుపుల:మండల వ్యాప్తం గా భారీగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, పల్లెల్లో వివిధ సమస్యలు ప్రజలు పడుతున్నారని,తక్షణమే బెల్ట్ షాపులు నిర్వహించ కుండా అడ్డుకట్ట వేయాలని సీపీఐ నాయకులు ఎస్సై నరసింహుడును కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు ఎల్వి రమణ, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, గరికిపల్లి చంద్రారెడ్డి, నాగభూషణం, గోపాల్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఎస్సైగా నరసింహుడు బాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా శనివారం సీపీఐ నాయకులు స్టేషన్‌లో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఎస్సైని కలిసిన వారిలో నాయకులు మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎల్వి రమణ, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్ బాషా, గరికపల్లె చంద్రారెడ్డి, నాగభూషణం, గోపాల తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ సెన్సస్ సర్వేకు ప్రతిఒక్కరూ సిబ్బందికి సహకరించాలి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్)ను జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుగుతుందని జిల్లాకలెక్టర్ టి.ఎస్. చేతన్ ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం జిల్లా స్థాయి శిక్షణ పుట్టపర్తిలోని పీడీ డి ఆర్ డి డి ఏ ఆఫీస్, మీటింగ్ హాల్ లో ఉదయం 09.30 కి జరుగుతుందని, జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు, వారి యొక్క మండలాలలో మిగతా సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మండలస్థాయిలో మరియు మునిసిపల్ పట్టణాల్లో ఈశిక్షణలు, ఎంపీడీవో-మునిసిపల్ కమీషనర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వే నందు 15-59 ఏళ్ళు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీ కి అనుగుణంగా, మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్-ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్‌సర్వేలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా నైపుణ్య గణనద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్‌ఆధారిత ఓటీడీపీ-బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురికావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 70-80 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు, అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుంటే సర్వే త్వరగా పూర్తిచేస్తే వీలుంటుందన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు.

దెబ్బతిన్న చెరువుకట్టకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-రొద్దం: ఇటీవల కురిసిన భారీవర్షాలకు 50 ఏళ్లుగా తురకల పట్నం చెరువు కట్టపై ఉన్న భారీ వృక్షం కూలి పోవడంతో చెరువు కట్ట పాక్షికంగా దెబ్బతింది. చెరువుకు సమృద్ధిగా నీరు రావడంతో చెరువు కట్ట తెగిపోతుందని గమనించి స్థానికులు బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితకు దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన మంత్రి అధికారులకు వెంటనే మరమ్మత్తులు పనులు చేపట్టాలని ఆదేశించడంతో ఇరిగేషన్ అధికారులు స్థానిక సీనియర్ తెలుగుదేశం నాయకులు మాధవ నాయుడుతో పాటు ఇతర నాయకులు గ్రామస్తులు ఆధ్వర్యంలో మరమ్మత్తులు పూర్తి చేశారు.

నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: రేషన్‌డీలర్లు ప్రజలకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ షాబుద్దీన్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని రేషన్ డీలర్లు, తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించి సీలువేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర సరుకుల్లో ఎలాంటి తేడాలు, నిల్వల్లో వ్యత్యాసం రాకుండా రేషన్‌డీలర్లు చూసుకోవాలని, తూకంలో వ్యత్యాసం రాకుండా పంపిణీ చేయాలని తెలిపారు. తూనికల అధికారి మాట్లాడుతూ ప్రతిడీలరు స్కేల్స్‌కు ముద్రలు వేయించుకోవాలన్నారు.లేనిచో రూ. 25 వేల వరకు అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల శాఖ అధికారి మహమ్మద్ గౌస్, డిప్యూటీ తాహసిల్దార్ నరసింహులు, స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-హిందూపురం: హిందూపురంరూరల్ పరిధిలోని చౌళూరు, బేవనహల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం డిఎం అండ్ హెచ్‌వో మంజువాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బేవనహల్లి పీహెచ్సీలో ఫార్మసీ, ల్యాబ్ తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు.రోగులు అందుతున్న సేవల వివరాలను వైద్యాధికారిణి పద్మజ, మంజునాథలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఎంపిహెచ్‌ఈవో మల్లప్ప, ఎంపిహెచ్ఎస్. వెంకటరమణ, కళావతి, ఫార్మసిస్ట్ విశ్వనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ ఆదిల్ తో పాటు సిబ్బంది వున్నారు.

28న గోరంట్లలో ప్రజా దర్బార్

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక వెలుగు ఐకెపి కార్యాలయంలో ఈనెల 28న సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ మారుతి తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు మంత్రి సవిత హాజరవుతారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అధికారులు సిబ్బంది తప్పనిసరిగా ప్రజా దర్బార్ కార్యక్రమంలో సంబంధిత ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి టెండర్ ఆమోదం

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక పాండురంగస్వామి ఆలయ పున:నిర్మాణానికి టెండర్ ఆమోదించబడింది.ప్రసిద్ధి పొందిన పాండురంగ స్వామి ఆలయపునర్నిర్మానం కోసం నిధులుమంజూరు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దేవాదాయ శాఖకు లేఖ రాశారు. సంబంధిత శాఖ వారు మంత్రి లేఖకు స్పందిస్తూ టెండర్లను ఆహ్వానించగా అనంతపురానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి అనే గుత్తేదారు రూ. 1,05, 32,880.92 లకు ఆలయ పునర్నిర్మానానికి సంబంధించిన టెండర్ దక్కింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీరు విడుదల చేశారు. ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మానానికి మంత్రి చొరవచూపి నిధులు విడుదల చేయించడం పట్ల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కాల్షియం అధికంగా లభించే ఆహార పదార్థాలనే తీసుకోవాలి



విశాలాంధ్ర-ధర్మవరం:కాల్షియం అధికంగా లభించే ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకుంటే ఎముకల సంబంధిత వ్యాధులనుండి కొంతనివారణ పొందవచ్చని ప్రముఖ బెంగళూరుకు చెందిన సాగర్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ హేమంత్, న్యూరో సర్జరీ నరేష్ కుమార్ తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి రెండు, నాల్గవ శనివారాల్లో అరగలేపోతన్న హాస్పిటల్‌లో డా. గణేష్, సాగర్ హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత ఆర్థోపెడిక్ శిబిరాన్నినిర్వహిస్తున్నారు.శనివారం నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ శిబిరంలో సుమారు 100 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, సూచనలు అందజేశారు. డా. గణేష్, సాగర్ హాస్పిటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మునీంద్ర, పోతున్న హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఫెర్టిలిటీ చెకప్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక ఎర్రగుంట సర్కిల్లో గల హెచ్పి పెట్రోల్ బంకు దగ్గర గల వీణ క్లినిక్ అండ్ ల్యాబ్ నందు ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత ఫెర్టిలిటీ చెకప్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఉచిత ఫెర్టిలిటీ చెక్ అప్ క్యాంపుతో పాటు ఐవిఎఫ్ యాక్సిస్ ఫెక్యూరిటీ క్లినిక్స్ నుండి ఉచిత ఫెర్టిలిటీ స్క్రీనింగ్ కూడా చేయబడునని తెలిపారు.రూ.500లు కూపను చేసుకొని మొదటి ఐయూఐ ప్రొసీజర్‌ను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ ఫెర్టిలిటీ చెకప్ క్యాంపులో డాక్టర్ కార్తిక-బెంగళూరు,డాక్టర్ రవి నాయక్ వైద్య చికిత్సలను అందిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 98859 85277కు గాని 96528 26395కు గాని సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

స్పెషల్ ఆధార్ క్యాంపు నిర్వహణ

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం..జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు రోజులపాటు రాజేంద్ర నగర్ సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రటరీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రేగాటిపల్లి రోడ్డులోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఆవరణలో స్పెషల్ ఆధార్ క్యాంపు నిర్వహించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ క్యాంపు నందు దాదాపుగా 50 మందికి పైగా ప్రజలు మరియు విద్యార్థులు ఆధార్ కార్డు నందు గల లోపాలను సరిచేసుకోవటం జరిగిందని,భవిష్యత్తులో ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించటానికి తాము అన్నివిధాల సహకరిస్తామని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో మహిళా పోలీసులు మంజుల,మాధవి, కళాశాల ఏవో రమేష్ పాల్గొన్నారు.

కళాశాలకు పూర్వపు విద్యార్థులు కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ సుదర్శన్ అధ్యక్షతన కళాశాల పూర్వ విద్యార్థులైన1974-76లో చదివిన మాజీ సర్పంచ్ కురిడ పద్మనాభయ్య కుటుంబ సభ్యులు పర్వతవర్ధిని జ్ఞాపకార్థం డా.కె.పి సుజాత, కె.పి.నీరజ, త్రివేణి , శ్రీనివాసమూర్తి, రాజేష్, ప్రసాద్, తదితరులు పాల్గొని కళాశాలకు ఆరు కంప్యూటర్లను కళాశాల విద్యార్థులకు బహుకరించారు. అనంతరం డాక్టర్ శైలజ మాట్లాడుతూ మేమందరం ఇదే కళాశాలలో చదివి నేడు ఉన్నతమైన స్థానంలో ఉన్నామంటే నాడు అధ్యాపకుల పర్యవేక్షణలో మేము కష్టపడిన దానికి ఫలితాన్నిపొందుతున్నామన్నారు. మీరు కూడా బాగా కష్టపడి అధ్యాపకులు చెప్పిన విషయాలు చక్కగా గ్రహించి అత్యున్నతమైన శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్‌లో డీఐఈవో రఘునాథ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థుల సమక్షంలో కంప్యూటర్లను ప్రారంభించారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని మరసలపల్లి పంచాయితీ పాలేపల్లి గ్రామ సమీపంలో శనివారం ఏడుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద, రూ 5,720 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మున్నీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మున్నీర్ అహ్మద్ మాట్లాడుతూ పాలేపల్లి గ్రామశివారులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియడంతో సిబ్బందితో కలిసి చాకచక్యంగా వలపన్ని జూదరులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలు జరిగినచో మా దృష్టికి తీసుకురావాలని వారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు.

21వ వార్షిక మహాసభ

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలోని స్థానిక చైతన్య మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో శనివారం 21వ వార్షిక మహాసభ, ఇంచార్జ్ ఏపీఎం సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లీగల్ కో-ఆర్డినేటర్ విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా వీరాపురం లక్ష్మీదేవమ్మ, కార్యదర్శి చిలమత్తూరు అంజనమ్మ, కోశాధికారి శెట్టిపల్లి రత్నమ్మ, ఉపాధ్యక్షురాలు కొడికొండ సాహెదాబాను, ఉప కార్యదర్శి కల్లూరు రత్నమ్మను సమావేశంలో ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు సమాజంలో అభివృద్ధి బాటలో నడవాలనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు, మహిళలు వంటింటి కుందేలు కారాదని, వారికోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, శ్రీదేవి, లక్ష్మీదేవి, జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, బాలాజీ, ముద్దన్న, గంగాధర్, బేకరీ గంగాధర్, నందీష్, అశ్వతప్ప, నాగేంద్ర మల్లికార్జునలు పాల్గొన్నారు.

నేటి మొక్కల పెంపకమే భవిష్యత్ తరాలను కాపాడుతుంది

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి మొక్కల పెంపకమే భవిష్యత్‌తరాలకు పర్యావరణం కాపాడుతుందని సాయిక్లీన్ అండ్ వాకర్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వారు మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మొక్కల పెంపకం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని వాటి పెంపక విషయంలో శ్రద్ధను కనపరచాలన్నారు. కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన సూర్యనారాయణ అనే దాతను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, హెడ్మాస్టర్లు కుల్లాయప్ప, ముస్తాక్ అహ్మద్, డీసీబీసీ గౌరవాధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, కార్యదర్శి జబిఉల్లా, సహకార దర్శి ఉదయ్, కోశాధికారి ఓంప్రసాద్‌లు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన జనసేన ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రమోద్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తమ సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు. స్పందించిన చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తాము పూర్తి దశలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

పోలీస్ సిబ్బందికి వ్యాసరచన వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసు సిబ్బందికి వ్యాస రచన, వక్తృత్వ పోటీలను శనివారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాల పిల్లలకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణలో పోలీసుల యొక్క చర్య, సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రణలో యువత పాత్ర అనే అంశాలపైఈ పోటీలు నిర్వహించారు.జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఈ వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు పర్యవేక్షించారు. ఈ పోటీలు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. వీటి యొక్క ముఖ్య ఉద్దేశం సిబ్బంది యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహించారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలకు విశేష స్పందన

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆస్పత్రి వైద్య నిపుణులతో ఉచిత కంటి పరీక్ష కు విశేష స్పందన లభించినట్లు ఎస్సై మునిప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరాపురం, గుడిబండ, మండలాల్లోని ప్రజలకు పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయగా 44 మంది ఆపరేషన్లు కోసం బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, అమరాపురం ఏఎస్ఐ రామాంజనేయులు, కానిస్టేబుల్స్ వెంకటేష్, శ్రీ రంగప్ప, మహమ్మద్ రఫీక్, డాక్టర్ అఖీల్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఎమ్మెల్యే బాలయ్య మార్క్

ఏపీలో హిందూపురం మోడల్‌గా మారనుందా..!

తండ్రి బాటలోనే ప్రజాసేవకు అంకితమవుతున్న వైనం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: ప్రభుత్వం ఏర్పడి న నాలుగు నెలలోనే రూ 100 కోట్లు నిధులు తెచ్చిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. హిందూపురం నియోజకవర్గంలో వరుసగా మూడు సార్లు హ్యాట్రిక్ కొట్టి అదే స్టైల్ లో అభివృద్ధి కూడా పరుగులు తీయి స్తున్నారు.గత రెండు విజయాలకు భిన్నముగా మూడోసారి ముచ్చటగా హ్యాట్రిక్ కొట్టి డిఫరెంట్ గా ట్రీట్ చేశాడు ఎమ్మెల్యే బాలయ్య, ఈ నేపథ్యంలో హిందూపురం నియోజకవర్గం ను పసుపుమయం చేయాలని కంకణం కట్టుకున్నట్లు సమాచారం, నాటినుండి ఇప్పటివరకు నటుడిగా ,నాయకుడిగా రెండు పడవలపై కాలు పెట్టిన ఆయన, ఇకపై కొత్త రాజకీయ నాయకుడిగా అవతారమెత్తతాడని తెలుస్తుంది. హిందూపురం పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆ పెద్దాయన ఏ ముహూర్తంలో పార్టీ పెట్టాడు గాని అప్పటినుంచి నందమూరిపురం గా నిలిచిపోయి సైకిల్ జైత్ర యాత్ర కొనసాగిస్తుంది, 2014లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన బాలయ్య అరంగేట్రం లోనే విజయాన్ని అందుకొన్నారు, 2019 2024 ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ గా నిలిచారు నియోజకవర్గంలో తన పట్టు నిలుపుకొన్నారు ' నా ' అన్నవారు ఎక్కడ ఉన్నా వారికోసం ఎంత దూరమైన వెళ్తా అన్న సినిమా డైలాగ్ నిజం చేస్తూ ఎక్కడ ఉన్న హిందూపురం ప్రజల బాగోగులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నాడు, తమ్ముళ్లకు ఏ కష్టం వచ్చినా బాలయ్య తన వంతు భరోసా ఇస్తూ అండగా నిలుస్తున్నాడు అంతేకాదు తాను అందుబాటులో లేకపోయినా సతీమణి వసుంధర దేవి ద్వారా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాడు దీంతో ప్రతి పక్ష నాయకులలో పక్కాగా ఎందుకు చేస్తున్నాడనే ప్రశ్న మిగిలింది. తొలిసారి గెలిచిన సందర్భంలో రూ 195 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నుండి పైప్ లైన్ వేపించి శాశ్విత మంచినీటి సౌకర్యం కల్పించారు, నియోజకవర్గంలో వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు, 2019 ఎన్నికలలో రాయలసీమ తరపున ఎమ్మెల్యేగా గెలిచినది 17 వేల మెజార్టీతో బాలయ్య ఒక్కరే. ఆ సమయంలో జగన్ వేవులో తన సొంత నిధులతో పురం లో అభివృద్ధి పనులు చేశారు ఈ నేపథ్యంలో ఎట్టకేలకు హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరాలని అప్పటి ప్రభుత్వం గట్టి ప్రయత్నమే చేసింది, స్వయంగా రాయలసీమ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టి సారించారు బాలయ్యకు గట్టి పోటీ ఇవ్వాలని వైసిపి జెండా ఎగరవేయాలని కురుబ దీపికమ్మను బరిలో దింపారు, రోజుల తరబడి స్థానికంగా ఉంటూ గ్రూప్ రాజకీయాలను చక్కబెట్టి వైసీపీని బలోపేతం చేయాలని కంకణం కట్టుకున్నారు, అయితే బాలయ్య రాజకీయాలను నిశితముగా గమనించి గెలుపు కోసం పోటీ పడి విజయం సాధించాలనే నెపంతో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులను, కార్యకర్తలను, కుటుంబ సభ్యులను బరిలో దింపి , గతంలో జరిగిన ఎన్నికల కంటే మెజార్టీతో గెలవాలని లక్ష్యముతో ముందుకు సాగారు. ఫలితముగా మూడవసారి మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించి విజయదుందబి మ్రోగించారు. అయితే భవిష్యత్తులో పార్టీని పటిష్టం చేయాలని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని హిందూపురం పసుపు మయంగా మార్చాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలవపేతం చేయడంతో పాటు సమస్తాగతను పటిష్టం చేయాలని, తెలుస్తుంది. నియోజకవర్గంలోని చిలమత్తూరు లేపాక్షి మండల ప్రజా పరిషత్ లో పట్టు సాధిస్తున్నారు,తండ్రి బాటలోనే బాలయ్య నడుస్తూ భవిష్యత్తులో అడ్డంకులు లేకుండా కార్యక్రమాలు చేయాలని దూర దృష్టిలో ఉన్నట్లు తెలుస్తుంది. రాబోయే ఎన్నికలలో ప్రత్యర్థులు లేకుండా చేయాలన్నదే ఆయన ధ్యేయంగా ఉంది. అయితే ఆయన ఆలోచన ఏ మేరకు ఉంటుందో వేచి చూడాల్సిందే.

పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: దీపావళి పండుగను పురస్క రించుకొని పట్టణములోని పాత్రికేయులకు నిత్యా వసర సరుకుల పంపిణీని ఎన్డీఏ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్‌బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ సమస్యలు పరిష్కరించే దిశగా పాత్రికేయులు కీలకపాత్ర వహించడం నిజంగా గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాత్రికేయులు తమ కలంతో సమాజాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని తెలిపారు. అవినీతి అక్రమాలను కథాంశాల రూపంలో తెలుపుతూ అధికారుల ద్వారా న్యాయం చేసేటట్లు తన వృత్తిని కొనసాగించడం సంతోషించ తగ్గ విషయమని తెలిపారు. పాత్రికేయులు ప్రజల సమస్యలను పరిష్కరించుటలోనే ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. న్యాయపోరాటంలో పాత్రికేయుల వృత్తి నాలుగవ పిల్లర్గా నిలుస్తోందని తెలిపారు. నిష్పక్షపాతంగా రాగద్వేషాలకు అతీతంగా తమ విధులను నిర్వర్తించడం ద్వారా ప్రజల అభివృద్ధిలో వాత్రికేయులు కీలక పాత్ర పోషించడం ఖాయమని వారు స్పష్టం చేశారు. అన్యాయాలను ఖండిస్తూ న్యాయం వైపు అత్యంత ప్రాధాన్యమైన వృత్తిని నడపడమే జర్నలిజం అని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన్ ఎన్డీఏ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబుకు పాత్రికేయుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి,జింకా రామాంజనేయులు, శ్యామరావు, అప్రా చెరువు వీర నారప్ప, గొట్లూరు రామకృష్ణ, సునీల్ కుమార్, బాలాజీ, ఊట్ల నరేంద్ర, ధర్మవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి మురళి గౌడ్, కోశాధికారి నాగభూషణ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి-నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీదేవి థియేటర్, గాంధీ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ అధికారులతో కలసి ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా గాంధీనగర్‌లోని కబరస్థాన్‌లో వర్షపు నీరు భారీ స్థాయిలో ఉండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించాలన్నారు. వర్షం వచ్చిన ప్రతి సారి ఇలాంటి సమస్యే వస్తోందని పలువురు మైనార్టీలు అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం ఏంటన్న దాని పై ఆలోచించాలని అన్నారు. మరోవైపు శ్రీదేవి థియేటర్, గాంధీనగర్ లో ఉన్న డ్రైనేజీలను శ్రీరామ్ పరిశీలించారు.చిన్నవర్షం కురిసినా..మోకాలి లోతులో నీరు చేరుతోందన్నారు. కనీసం మనుషులు నడిచే వెళ్లే అవకాశం కూడా ఉండదన్నారు. డ్రైనేజీలోని మట్టి, చెత్తా చెదారం రోడ్లపై అలాగే ఉండిపోతోందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటన్నది మున్సిపల్ అధికారులతో చర్చించారు. శ్రీదేవి థియేటర్ ప్రాంతం దిగువ ప్రాంతంలో ఉండటం, అలాగే డ్రైనేజీలు కుదించకపోవడం వంటి దీనికి ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈసమస్యకు శాశ్వత పరిష్కారం ఏంటన్నది అధికారులు గుర్తించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మరోవైపు ఇటీవల ధర్మవరం సీఐ నాగేంద్ర ప్రసాద్ తల్లి హత్యకు గురైన నేపథ్యంలో ఆయన్ని శ్రీరామ్ పరామర్శించారు. ఈ సంఘటన తనకు చాలా బాధ కల్గించిందని.. నమ్మిన వాళ్లే ఇలా చేయడం దుర్మార్గం అన్నారు. ఈ ఘటన నుంచి త్వరగా కోలుకుని.. తిరిగి విధుల్లో కావాలని శ్రీరామ్ సీఐతో అన్నారు.

నిషేధిత మందులను అమ్మితే కఠిన చర్యలు తప్పవు



విశాలాంధ్ర-కదిరి: కదిరిలోని ఎరువుల దుకాణదారులు నిషేధిత మందులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి వై.సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎరువులు, క్రిమి సంహారక మందుల దుకాణాలు తనిఖీ చేస్తూ ప్రతి దుకాణం నందు స్టాక్ రిజిస్టర్‌లు, లైసెన్స్‌లు కలిగి ఉండాలని, గడ్డి మందు గ్లైఫోసేట్ నిషేధిత గడ్డి మందు అమ్మరాదన్నారు. ఈ నిషేధిత గడ్డి మందు ని విక్రయించిన యెడల చట్ట ప్రకారం చర్యలు తప్పవని విక్రయదారులను హెచ్చరించారు.ఈమందుని పొలంలో పిచికారి చేయడం వలన ప్రమాధకరమైన జబ్బులు కాన్సర్ వంటి అతి ప్రమాదకరమైన జబ్బులు రావడానికి ఆస్కారం ఉందని తెలిపారు.రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఏడిఏ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

మనోహర్ మృతికి సంతాపం తెలిపిన నాయకులు



విశాలాంధ్ర-ఆగళి: మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మడకశిర టీడీపీ అధ్యక్షుడు మనోహర్ మృతికి మండల నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశా శనివారం నాయకులు సమావేశమయ్యారు. కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. చిన్న వయసులోనే మనోహర్ అకాలమృతి చెందడం తీవ్రఆవేదనకు గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మండల్ బీసీ సెల్ నాయకులు తిప్పేస్వామి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెప్మా జిల్లా సమాఖ్య ఏర్పాటు



విశాలాంధ్ర-పుట్టపర్తి: మెప్మా జిల్లా సమాఖ్య ఏర్పాటు మెప్మా పిడి విశ్వ జ్యోతి చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మెప్మా మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రశాంతి జిల్లా సమాఖ్య కార్యలయంలో సంస్థాగత నిర్మాణం జిల్లా నూతన అర్బన్ జిల్లా సమాఖ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడి విశ్వజ్యోతి మాట్లాడుతూ జిల్లా నూతన అర్బన్ జిల్లా సమాఖ్య ఏర్పాటు చేసి నెల వారి సమావేశములు నిర్వహించి మెప్మా పట్టణ సమాఖ్యల పనితీరు మెప్మా కార్యక్రమాలపై పట్టణ సమాఖ్య అవగహన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రశాంతి జిల్లా సమాఖ్య కార్యలయంలో శ్రీ సత్య సాయి జిల్లా నూతన అర్బన్ జిల్లా సమాఖ్య ఏర్పాటు చేయడమైనది. అర్బన్ జిల్లా సమాఖ్య కు శ్రీ సత్య సాయి అర్బన్ జిల్లా మహిళా ముచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ పేరు నిర్ణయించడం జరిగింది. మహిళా సమాఖ్య సభ్యులను ఎన్నుకున్నారు.

కె.విజయ లక్ష్మి అధ్యక్షులు (హిందూపురం) ఉపాధ్యక్షులు గా కదిరికి చెందిన సిరీన్,యు. పద్మావతి పుట్టపర్తి కార్యదర్శి, పద్మావతి మడకశిర సహాయ కార్యదర్శి, యం.కాంతమ్మ ధర్మవరం కోశాదికారి, సభ్యులుగా ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 27, అక్టోబర్ 2024

మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకుందాంలి-ఎంపీ అంబికా

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామం నందు 12వ మహర్షి వాల్మీకి జయంతి వార్షికోత్సవ వేడుకలను శనివారం వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబి కాలక్ష్మీనారాయణ, మడకశిర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షుడు మోహన్, రాష్ట్ర వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు జి టిఅనిల్ కుమార్, ఎంపీటీసీ శ్వేత నగేష్ తదితరులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం నందు స్థానిక తమ్మిడేపల్లి వాల్మీకి సంఘం అధ్యక్షుడు హనుమంత రాయ, నాయకులునరసింహమూర్తి, హనుమంతరాయ, ఏపీఓ సురేష్, శివలింగప్ప ,రాజప్ప, శివానంద్ ,గంగాధర్ తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ దేశానికే కాకుండా ప్రపంచానికి దిశానిర్దేశగారామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి ఆశయాలకు అనుగుణంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వాల్మీకి కులస్తులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుల దృష్టికి తీసుకెళ్లి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా స్థానిక నాయకులు వాల్మీకి కులస్తులు దేవాలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందించాలని అధ్యక్షుడు హనుమంతరాయ జీటీ అనిల్ కుమార్ లు కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సమాజ శ్రేయస్సు కొరకు అన్ని వర్గాలతో కలిసిమెలిసి వాల్మీకులు ఆదర్శంగా వెలగాలని పిలుపునిచ్చారు .అదేవిధంగా తమ పిల్లలను బాగా చదివించి సమాజంలో ఉన్నత లక్ష్యాన్ని అధిరోహించే విధంగా పిల్లలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు కష్టార్జితంతో కూలి పనులు చేసుకునే తమ కుటుంబాలను పోషించే నిరుపేద సామాన్య బీదరికం కలిగిన ఎన్నో కుటుంబాలు చదివించలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు కూడా విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక వాల్మీకి సేవా సంఘం నాయకులు అనిల్ కుమార్ హనుమంతరాయప్ప గుండప్ప రఘు శివనంద్ శివలింగప్ప నాగరాజు పవన్ తదితరులు విచ్చేసిన ప్రముఖులను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులకు 'ఆపార్' సదుపాయాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు ఉన్నట్లే ప్రతి విద్యార్థికి 12అంకెల జీవితకాల గుర్తింపు వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తుంది. ఇందులో భాగంగా ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (ఆపార్) కార్డును రూపొందిస్తుంది.విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అభ్యసనను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడేలా జాతీయ విద్యా విధానం 2020 కు ప్రభుత్వం రూపకల్పన చేసింది. దీని అమలులో భాగంగా ఈచర్యలు చేపట్టారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల, కళాశాలలో చదివే విద్యార్థులకు శాశ్వత విధానంలో గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డును ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఆధార్ తరహాలో వన్ నేషన్ స్టూడెంట్ నినాదంతో కేజీ-పీజీ వరకు విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వనున్నారు. 9 నుండి 12 తరగతుల కు.. మొదటి దఫగా 9 నుండి 12 తరగతుల విద్యార్థుల వివరాలను యు డైస్ ప్లస్ లో అప్లోడ్ చేస్తున్నారు. విద్యార్థి పేరు ,పుట్టిన తేదీ, లింగం ,క్యూఆర్ కోడ్,ఫోటో, గ్రేడ్, క్రీడల్లో సాధించిన విజయాలు, వ్యక్తిగత విద్య ,సంబంధిత వివరాలు మొదలైనవి డిజిటల్ కార్డులో నమోదు చేస్తారు. విద్యార్థికి సంబంధించిన వివరాలు అన్ని ఆ కార్డులో నమోదు చేయడంతో కార్డును స్కాన్ చేస్తే విద్యార్థి మొత్తం వివరాలు వెంటనే తెలుసుకునే అవకాశం ఉంది.

బ్యాంకు ఖాతాతో అనుసంధానం.... విద్యార్థి బ్యాంకు ఖాతా, డిజి లాకర్ తో ఆపార్ కార్డు అనుసంధానమై ఉంటుంది. డీజీ లాకర్ వివ రా లు నమోదు చేస్తే విద్యార్థి పేరుతో పాటు ఆపార్ కార్డు కనిపిస్తుంది. తద్వారా వివిధ విద్య సంస్థలలో ప్రవేశాలు, ప్రవేశ పరీక్షలలో వివరాలు నమోదు, ఉపకార వేతనాలు మంజూరు ,ఉద్యోగాల భర్తీ వంటి సందర్భాల్లో ఈ కార్డు ప్రధాన పాత్ర పోషిస్తుంది.

తల్లిదండ్రుల తప్పనిసరి అనుమతి... అపార్ అందించేందుకు తల్లిదండ్రుల నుంచి ముందుగా అనుమతి పత్రం తీసుకోవాలి. 18 ఏళ్లలోపు విద్యార్థులు మైనర్లు కాబట్టి వారి తల్లిదండ్రుల నుంచి సమ్మతి కోరుతూ అనుమతి పత్రాలు తీసుకుంటున్నారు.

నకిలీ ధ్రువపత్రాలకు అవకాశం ఉండదు
ఎంఈఓ మల్లికార్జున

అపార్‌తో విద్యార్థులకు సంబంధించి వివరా లు ఒకే ఐడీలో నమోదు అవుతాయి. ప్రతి విద్యార్థి ఆపార్ కార్డు కోసం నమోదు చేసుకోవాలి. కేజీ నుండి పీజీ వరకు చదువుతున్న వారికి ఈ గుర్తింపు సంఖ్య ఇస్తారు.ఒకసారి ఆపార్ నెంబర్ పొందితే వివారలన్నీ అందు లో ఉంటాయి. ఐడిస్కాన్ చేస్తే విద్యార్థి వివరా లు కనిపిస్తాయి. దీంతో నకిలీ ధ్రువపత్రాలకు అవకాశం ఉండదు.

కలకలం సృష్టించిన తుపాకీ కాల్పుల కేసు ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 20వ తేదీన ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి కాల్పుల కలకలం మోగింది. ఈ కేసు బత్తలపల్లి పోలీసులు ఐదు రోజుల్లోనే చేదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న ధర్మవరంలోని డిఎస్పీ కార్యాలయంలో విలేకరులతో ఈ కేసుకు సంబంధించిన విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ నకిలీ బంగారం వ్యాపార విషయంలో అనంతపురం కదిరి జాతీయ రహదారి బత్తలపల్లి మండలం రామాపురం కూడలిలో ఆదివారం ఉదయం రెండు ముఠా సభ్యుల మధ్య జరిగిన కాల్పుల వ్యవహారం కేసులో రెండు ముటాలకు చెందిన పదిమంది ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.అనంతపురం- కదిరి జాతీయ రహదారిపై బత్తలపల్లి మండలం రామాపురం కూడలిలో రెండు ముటాల మధ్య కాల్పులు జరిగాయని, ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేసు విచారణ వేగవంతం చేయాలని డీఎస్పీను ఆదేశించడం జరిగిందన్నారు. డిఎస్పి శ్రీనివాసులు నేతృత్వంలో సిఐలు ప్రభాకర్, నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప బత్తలపల్లి ఎస్ఐలు నాలుగు పోలీసు బృందాలను గా ఏర్పడి ఈ ముఠా సభ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో హైదరాబాద్‌కు చెందిన 8 మంది ముఠా సభ్యులు, షికారి పాలెం గ్రూపుకు చెందిన మరో ఇద్దరు ముఠా సభ్యులను అరెస్టు చేశామన్నారు. ముద్దాయిలు వివరాలు తెలుపుతూ పులి అరవింద్ కుమార్, స్వగ్రామం నార్మెట్ట గ్రామం, జనగాం జిల్లా, తెలంగాణ స్టేట్, ప్రస్తుతం పాపిరెడ్డి నగర్, జగద్గిరీగుట్ట, హైదరాబాద్, తెలంగాణ స్టేట్ ఉంటున్నారని, గుల్ల నాగరాజు, వయస్సు పాపిరెడ్డి నగర్, జగద్గిరీగుట్ట, హైదరాబాద్, తెలంగాణ స్టేట్,కీసరి నరేశ్, మంసానిపల్లి గ్రామం, జనగాం జిల్లా, తెలంగాణ స్టేట్, జాన్వేష్, ఐజా మండలం, గద్వాల్ జిల్లా, తెలంగాణ స్టేట్,నవాబ్ పేట సాయి రితీష్ రెడ్డి, మల్కాపూర్ గ్రామం, చేవెళ్ళ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ స్టేట్ ,సంతక సతీష్,బిక్కవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్, షైక్ షంషేర్ ఖాన్, కంకర కుంట, నగరపాళ్యం రోడ్, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్,అజోజీ అరవింద్ కుమార్, జె.పి. కాలనీ, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ స్టేట్. పోమర్ బంగారి, షికారి పాల్యం, వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్, రాణా హరీష, షికారి పాల్యం, వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అని తెలిపారు.పరారీలో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వీరు తెలంగాణ జనగామ జిల్లా, మానసన్పల్లి గ్రామంలోని నరేశ్ ను సంప్రదించి, నకిలీ బంగారాన్ని రూ.15 లక్షలకు విక్రయించే ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు, శికారిపాల్యం ముఠా నకిలీ బంగారం అమ్మకం గురించి ముందుగానే తెలిసిన నరేష్, హైదరాబాదుకు చెందిన పులి అరవింద్ కుమార్ అనే వ్యక్తిని సంప్రదించి, పైన పేర్కొన్న ముఠా యొక్క పద్ధతుల గురించి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. సైబర్ క్రైమ్ లో ఎథికల్ హ్యాకర్ అయిన అరవింద్, తన సహాయకులతో కలిసి రైడ్‌ను ప్లాన్ ద్వారా ఇలా నకిలీ బంగారం విక్రయించే ముఠాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి తన "ఎ.కె. సైబర్ న్యూస్ యూట్యూబ్" ఛానెల్లో అప్లోడ్ చేయడానికి జరిగే సంఘటనలను రికార్డ్ చేయాలని ప్లాన్ చేయడం జరిగిందని, ఈ మేరకు ఈనెల 20వ తేదీన నిర్ణీత సమయం ప్రకారం సుమారు 09.00 గంటలకు శికారిపాలెం ముఠా, పులి అరవింద్ బృందం రామపురం గ్రామం, బతలపల్లి పీఎస్ సమీపంలో సమావేశం కావడం జరిగింది అన్నారు. ఈ కేసులో షికారి పాల్యం గ్రూపుకు చెందిన ముద్దాయిలు రాణా బాబు రావు, పోమరి విలాస్ఇలాచి లను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. ఈ కేసుకు సంబంధించిన రెండు కార్లు, రెండు నకిలీ తుపాకులు, 19 నకిలీ ప్లాస్టిక్ బుల్లెట్లు, సుమారు రెండు %ఖ+% లు గల నకిలీ బంగారు పూసల చైను, ఒక వాకి-టాకీ , ఒక మైకు లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తదుపరి ఎస్పీ రతరత్న పోలీస్ అధికారులను అభినందించారు. ఈ కేసును నాలుగు రోజుల్లో చేదించిన ధర్మవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులను, ఎస్ ఓ జి టీమ్ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించడంతోపాటు రివార్డ్స్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సి ఐ లు నాగేంద్రప్రసాద్ ప్రభాకర్, రెడ్డప్ప, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

సభత్వం తీసుకుందాం- భవిష్యత్‌కు బాటలు వేసుకుందాం..!

విశాలాంధ్ర-కదిరి: టీడీపీ సభ్య త్వం తీసుకుందాం-భవిష్యత్ కు బాటలు వేసుకుందామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాలూకా పరిధిలోని ఆరు మండలాలలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతం లో ప్రవేశ పెట్టిన సభ్యత్వ రుసుము రూ.100 చెల్లిస్తే రెండు సంవత్సరాలలో ఏదయిన ప్రమాదం సంభవిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షలు ప్రమాద భీమా ఉండేదని, ప్రస్తుతం అదే రూ.100లకు రెండు సంవత్సరాలలో మృతి చెందితే ఆ కుటుంబాన్ని ఆదు కోవాలనే సంకల్పంతో 5లక్షల బీమా ఉంటుందని సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.తాలూకా పరిధిలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు కోసం నేటి నుండి నాంది పలికినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాహిద్ హుస్సేన్, టిడిపి నాయకులు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, పర్వీన్ బాను,డైమండ్ ఇర్ఫాన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూడేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు మేరకు ఉరవకొండ నియోజకవర్గం కుడేరు మండల అంతరగంగ గ్రామంలో టీడీపీ పార్టీ చేపట్టిన సభ్యర్థు నమోదు కార్యక్రమం చేపట్టారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారుపు శ్రీధర్ చౌదరి కన్వీనర్ మురళి. మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య.మండల ప్రధాన కార్యదర్శి శివయ్య. క్లస్టర్ ప్రసాద్.మండల నాయకులు పుట్టా. నరేష్.జయప్రకాష్ గౌడు.బొమ్మయ్య.బాట వెంకటేష్. శ్రీధర్.ఎం.ఎం.హల్లి రాజు..కుడేరు సర్పంచ్ లలితమ్మ.అంతరగంగ నాయకులు సత్యన్న. గుండం ఓబులేసు.బాలన్న.చంద్రన్న.విశ్వనాథ.వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

శింగనమల: నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో టీడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బండారు లీలావతి ఆలం నరసా నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు గుర్రప్ప నాయుడు,సీనియర్ నాయకులు ఆలం వెంకట నరస నాయుడు,రంగా రెడ్డి ,మండల కన్వీనర్ ఎర్నాగప్ప,టీడీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం సభ్యత్వ కార్యక్రమం శెట్టూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రూ.100 లతో సభ్యత్వం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తద్వారా రూ.5 లక్షల భీమా వర్తిస్తుందన్నారు. మండల కన్వీనర్ టి ఆర్ తిప్పేస్వామి, మాజీ జెడ్పీటిసి గురు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో శనివారం టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ప్రత్యేక లింక్ ద్వారా ఎవరైనా తమ స్మార్ట్ ఫోన్‌లో సభ్యత్వ నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ డడియాల ఆదిపాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద శనివారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తకు తొలిమెట్టు అన్నారు. పార్టీకి అండగా ఉంటున్న కార్యకర్తల కోసం వారి కుటుంబ సభ్యుల భరోసా కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న వారికి అయిదు లక్షల ప్రమాద బీమా, సాధారణ మరణానికి పది వేల రూపాయలు మట్టి ఖర్చుల కోసం ఇస్తారని విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుందని తెలియజేశారు. పార్టీ సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి భరోసా అన్నారు. వార్డు, గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

గుంతకల్లు: స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం

మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి మండలం మాజీ ఎంపీపీ వీరభద్రయ్య,గుంతకల్లు నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు మల్లికార్జున ముని గౌడ్ పలువురు టీడీపీ శ్రేణులు జితేంద్ర గౌడ్ చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

గుత్తి: గ్రామీణం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

కార్యక్రమం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గుత్తి మండలం కే ఊబిచర్ల లో శనివారం ప్రారంభించారు. అదేవిధంగా ఊబిచర్ల గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరగడం ఈ విషయం తెలుసుకున్న గుమ్మనూరు నారాయణ గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు తెదేపా కార్యకర్త కుటుంబానికి 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.అదేవిధంగా కే ఊబిచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్ర తన వంతు సహాయంగా 10.000 వేల రూపాయలు పేదవారికి సభ్యత్వం కట్టిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: కార్యకర్తలకు నిరంతరం అండగా ఉండేది టీడీపీ మాత్రమేనని, పార్టీ ఉంటేనే.. మనందరి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో

శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రారంభించి వారు సభ్యత్వ నమోదు రెన్యూవల్ చేసుకున్నారు.

ఓబుళ దేవర చెరువు: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ

కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జీ పల్లె రఘునాథ్ రెడ్డి లు పిలుపు నిచ్చారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పల్లె ప్రారంభించారు. జడ్పీ మాజీ సభ్యులు పిట్టా ఓబుళ రెడ్డి, కన్వీనరు జయచంద్ర, సినియర్ నాయకులు జయన్న, మాజీ కన్వీనర్లు రాజారెడ్డి, రామానాయుడు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, సర్పంచులు రేణుకా బాయి , శంకర్ రెడ్డి, నాయకులు బూదిలి ఓబుళరెడ్డి, తుమ్మల మహబూబ్ బాష, నిజాం, మిసేవా సుధాకర్, చికెన్ షాను, మండెం చాంద్ బాష, పొగాకు షబ్బీర్‌బాష, స్కూల్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు, బడిశం రామాంజి నేయులు, సునీల్ కుమార్, గంగాద్రి, తంగేడుకుంట సాకివేల శ్రీనివాసులు, బి.వి. రమణ, చౌట క్రిష్టప్ప, సనత్ కుమార్ స్వామి, రంగనాథ్, సోమగుట్ట ఆనందరెడ్డి , అంజనరెడ్డి, సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూష స్పందన లభించింది. మండల కన్వీనర్ సిద్ధ లింగప్ప, హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరగంటి చంద్ర, తొగట వర క్షత్రియ సంఘ అధ్యక్షులు సిసి హరి మండల రైతు సంఘ నాయకులు హరికృష్ణ, చల్లపల రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, టౌన్ అధ్యక్షులు వడ్డే సూరి, శరత్ చంద్రారెడ్డి, శ్రీరాములు, రమణ, సతీష్, ప్రభాకర్, అన్సర్, శ్రీనివాసులు తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బుక్కపట్నం: కార్యకర్తల సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమవుతుందని నాయకులు తెలిపారు. శని వారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ యశోద, చెన్న కృష్ణ, గంగాధర్, వెంకట్ రాముడు, రామ సుబ్బారెడ్డి,మాజీ ఎంపీపీ బాలు,తెలుగు యువత నాయకులు మంజు, వాజిద్, మంజునాథ్,దేవి శెట్టి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా నిలవాలని ఉద్దేశంతో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వారికి అండగా నిలవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి బిరే వేణుగోపాల్ రాయల్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి,నిమ్మల శ్రీధర్,చంద్ర,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి,మాజీ కో ఆప్షన్ సభ్యులుఅజ్మతుల్లా,వార్డు సభ్యులు నాగరాజు,తిరుపాల్, రాజారెడ్డి,మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం, సుబ్బారెడ్డి, ఏమానుల్లా, హరి, లక్ష్మీనారాయణ, అనుమోలు హరి,రుషబ దేవుడు,చాంద్‌భాష, బాలకృష్ణ, అమరతో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ: రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పార్టీ సభ్యత్వ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు మరియు సానుభూతిపరులు పాల్గొన్నారు.

రొళ్ల: తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వం నమోదు పేద ప్రజలకు వరం లాంటిదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని చేసుకోవాలని తెదేపా మండలం అధ్యక్షుడు దాసిరెడ్డి,రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప మాజీ సింగల్ విండో అధ్యక్షులు బి.యస్ గురుమూర్తి,క్లస్టర్ ఇంచార్జ్ భరత్ తెలిపారు.తెదేపాజాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సభ్యత్వనమోదు కార్యక్రమంలో భాగంగామడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని హెూట్టేబెట్ట గ్రామ పంచాయతీ కేంద్రంలో టిడిపి నాయకులు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని అట్ట హాసంగా ప్రారంభించారు.

ముదిగుబ్బ: తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం - 2024, ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం మల్లెపల్లి పంచాయతీ ఆకుతోటపల్లిలొ ముదిగుబ్బ మండల నాయకులు తెదేపా కార్యకర్తలు కలిసి గంగమ్మ స్వామికి పూజలు నిర్వహించి తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు కరణం ప్రభాకర్ నా యుడు,రమేష్ బాబు,తుమ్మల మనోహర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల సూరి, కోట్ల బాబి, కొలసాని చంద్ర, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగళి : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా నిలవాలని ఉద్దేశంతో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వారికి అండగా నిలవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి మండల ప్రధాన కార్యదర్శి జయప్ప మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు కోడిపల్లి రమేష్ క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగిరి : టీడీపీతోనే అన్ని వర్గాలకు గుర్తింపు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్. నారాయణ చౌదరి అన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు రామగిరి మండలం శనివారం ఎంసీ పల్లి పంచాయతీ గరిమేకలపల్లిలో సభ్యత్వాన్ని ప్రారంభించారు. టీడీపీ సభ్యత్వం ద్వారా కుటుంబప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రమాద బీమా కూడా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు జిల్లా కుంటిమద్ది రంగయ్య, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మాజీ ఎంపీపీ పరందామయాదవ్,కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు లింగా శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: గోరంట్ల మండలంలోని మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.

వేలంపాట దక్కించుకున్న హనుమంతరాయప్ప...

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని మల్లినమడుగు పంచాయతీలో శనివారం పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ ఇంచార్జ్ ఈ.ఓ.ఆర్.డి బాబురావు సమక్షంలో చింత తోపు వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటలో చుట్టుపక్కల గ్రామాల నుంచి 12 మంది పాల్గొన్నారు సిసి గిరి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప 61,000 అత్యధికంగా పాడి చింతతోపును దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఓబులప్ప,సర్పంచ్ శారదమ్మ నాయుకులు యంజారప్ప తదితరులు పాల్గొన్నారు..

ఉచిత వైద్య శిబిరానికి అనూస్య స్పందన

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి కేంద్రం లోని ఓరియంటల్ జిల్లా పరిషత్ పాఠశాలలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో లేపాక్షి జనసేన నాయకుడు లోకేష్ సహకారాలతో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూష స్పందన వచ్చింది. శనివారం ఉదయం ఏర్పాటు చేసిన శిబిరంలో పెద్ద ఎత్తున ప్రజలు తమ ఆరోగ్య పరీక్షలను డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది మార్క్ హాస్పిటల్ నుండి వారి సౌజన్యంతో ప్రజలకు సేవలు అందించారు. 160 మంది పరీక్షలు చేయించుకోగా 25 మందిని మార్క్ బెంగళూరు హాస్పిటల్కు డాక్టర్లు రిఫర్ చేశారు వీరికి ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.ఈ శిబిరానికి టిడిపి మండల కన్వీనర్ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ బిజెపి నాయకుడు బద్రి జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు శిబిరాన్ని పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులకు వైద్య సిబ్బందికి జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చక్రి కొల్లగుంట శేఖర్ మల్లికార్జున నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి ఎమ్మెల్యే విరాళం అందించిన

విశాలాంధ్ర-శెట్టూరు: శెట్టూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయస్వామి దేవాలయంకి అభివృద్ధి కోసం 50 వేల రూపాయలు విరాళం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు శనివారం ఆలయ కమిటీ సభ్యులు కు అందజేశారు. ముందుగా దృశ్యాలు వాలతో సత్కరించి శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి రమ్మని ఆహ్వానించారు. పార్టీలతో సంబంధంలేకుండా వారి ఆహ్వానం నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా స్పందించిన అమిలినేని సురేంద్ర బాబు తక్షణమే రూ.50వేలు విరాళం అందించారు.ముస్ముందు ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, సోమనాథ్ రెడ్డి సర్పంచ్ కుమార్, బోయ తిప్పే స్వామి, హరినాథ్ రెడ్డి, గొల్ల వెంకటేష్, ఆదిశేషం, నగేష్ యాదవ్, ఎమ్మెస్ రాయుడు, చటాకుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడే శతవసంత కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రీయ స్వయం సేవక సంఘం 99 సంవత్సరాలుగా అన్ని ప్రాంతాలు నగరాలు జిల్లాలు, ఖండాలు, మండలాలు విస్తరించి గ్రామాలకు చేరుకునే దిశగా అందరినీ కలుపుకొని వేగవంతంగా జన్మ శతాబ్దిలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం పట్టణములోని పురవీధులలో పద సంచలన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖండ సేవా ప్రముక్ ఓబుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి నూరు సంవత్సరాలు అయిన సందర్భంగా పత సంచలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూ బంధువులందరూ క్రమశిక్షణతో సంఘటితంగా గణేష్ ధరించి రావాలని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం మధ్యాహ్నం 2 15 కు, మధ్యాహ్నం 3బీ45 నుండి పత సంచలనం ప్రారంభమవుతుందని తెలిపారు. కళాజ్యోతి, ఆర్టీసీ బస్టాండ్, పీఆర్టీ, గాంధీ సర్కిల్, తెరు బజార్, అర్జుమన్ సర్కిల్ మీదుగా కళాజ్యోతి చేరుకుంటుందని తెలిపారు. సార్వ జ నికోత్సవం సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు కళాజ్యోతిలో ఉంటుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఆర్మీ హానరబుల్ లెఫ్ట్ ఫ్రంట్ శ్రీధర్, ప్రధాన వక్తగా కొండపల్లి రామారావు- ప్రాంత భౌతిక ప్రముఖ విశాఖపట్నం వారు హాజరవుతున్నట్లు తెలిపారు.

వెనిజులా వైస్ ప్రెసిడెంట్ బృందానికి స్వాగతం పలికిన అధికారులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్యసాయి బాబా మహా సమాధి దర్శనార్థం శనివారం వెనిజులా దేశానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ రోడ్ రిడ్జ్ డెల్సీ బృందం ప్రత్యేక విమానంలో సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నారు. వారి బృందానికి శనివారం సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి, విజయ్ కుమార్, ఏ ఆర్ డి ఎస్ పి జెడ్ విజయ్ కుమార్ లు స్వాగతం పలికి పుష్పగుచ్ఛలు అందజేశారు.